వైద్య వృత్తి పవిత్రమైంది

నాగర్‌కర్నూల్ క్రైం: సమాజంలో వైద్య వృత్తి పవిత్రమైందని జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.రఘు అన్నారు. మంగళవారం జనరల్ ఆస్పత్రిలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించి వైద్యులను శాలువాలు పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో డాక్టర్ బిధాన్ చంద్రారాయ్ ఆరోగ్య రంగానికి అందించిన సేవలకు గుర్తింపుగా జాతీయ వైద్యుల దినోత్సవ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్యులు అందుబాటులో ఉండి నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ సుప్రియ, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ రవిశంకర్ నాయక్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, క్లాస్‌మెంట్ క్లబ్ అధ్యక్షుడు పోల శ్రీనివాస్, సత్య సాయి సేవ సంస్థ కన్వీనర్ హకీం, విశ్వప్రసాద్ పాల్గొన్నారు.


నాగర్‌కర్నూల్ జనరల్ ఆస్పత్రిలో వైద్యులను సన్మానిస్తున్న సూపరింటెండెంట్ రఘు

వైద్యుల సేవలు వెలకట్ట లేనివి

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని లయన్స్ క్లబ్, వాసవీ క్లబ్ భవనంలో వైద్యులను వాసవీ క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్ శాలువాతో సత్కరించి మెమెంటో బహూకరించారు. లయన్స్ క్లబ్ ఆమనగల్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, వైద్యులు డాక్టర్ దామోదర్ రెడ్డి, శివరాం, డాక్టర్ మురళీధర్, రంజిత్, కృష్ణ, చంద్రకాంత్, శ్రీనివాస్, సిరి చందన, క్లబ్ కార్యదర్శి రవికుమార్, జిల్లా ఆఫీసర్ శంకర్, చిగుళ్లపల్లి శ్రీధర్, నారాయణ రాజు, కార్యదర్శి గంప శ్రీను, కోశాధికారి శ్రీనివాస్, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.


వైద్యులకు సన్మానిస్తున్న కల్వకుర్తి వాసవీక్లబ్ సభ్యులు

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట: మండలంలోని ఇప్పలపల్లికి చెందిన సీనియర్ సిటిజన్ల ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఇస్మాయిల్, ఎంఎల్‌హెచ్‌పీలను సన్మానించారు. అదేవిధంగా ఆవంచ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వాతితో పాటు వైద్య సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఫార్మసీ ఆఫీసర్ బాల్‌రాజ్, రాణమ్మ, హేమిమా, స్వప్న, మంజుల, జ్యోతి, పలువురు ఆశవర్కర్లు పాల్గొన్నారు.


తిమ్మాజిపేటలో

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

వెల్దండ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులను సన్మానించారు. డాక్టర్ సింధు, బీఆర్‌ఎస్ నాయకులు యాదగిరి, ప్రసాద్, రాజు, చంద్రశేఖర్, రఘుగౌడు, గణేష్, రవికుమార్, శ్రీను, విశాల్ తదితరులు ఉన్నారు.


వెల్దండలో..

క్లుప్తంగా

జియో ట్యాగింగ్ చేయాలి

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని పలు వార్డులలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వార్డు ఆఫీసర్లతో కలిసి పరిశీలించి, నిర్మాణ ప్రగతిని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వార్డు ఆఫీసర్లు, లబ్ధిదారులు ఉన్నారు.

ప్రకృతి సంరక్షణ అందరి బాధ్యత



నాగర్‌కర్నూల్ రూరల్: ప్రకృతి సంరక్షణ అందరి బాధ్యత అని ప్రముఖ డాక్టర్ చెన్నయ్య అన్నారు. మంగళవారం డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పట్టణంలోని రాంనగర్ కాలనీలో మొక్క నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్య నివారణకు అందరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మధు, నాయకులు కుర్మయ్య, సుల్తాన్, శివ, రాము పాల్గొన్నారు.

స్వర్ణకారుల పొట్ట కొట్టొద్దు

నాగర్‌కర్నూల్ రూరల్: బడా సంస్థలకు గ్రామీణ ప్రాంతాలలో అనుమతులు ఇచ్చి స్వర్ణకారుల పొట్టలు కొట్టొద్దని స్వర్ణకార సహకార సంఘం సభ్యులు కోరారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ఓ గోల్డ్ సంస్థ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం ఆ సంఘం నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రచారి ప్రతాప్‌చారి, రాజుచారి, శ్రీనివాసచారి, శేఖర్‌చారి, వేణు, అశోక్, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

యూనిఫామ్స్ అందజేత


కోడేరు: మండలంలోని ఎత్తం జెడ్పీహెచ్‌ఎస్, పీఎస్ పాఠశాలలకు ఉచిత ఏకరూప దుస్తులను హెచ్‌ఎం ఆంజనేయులు, ఎల్లయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఆర్పీ సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ చేపట్టాలి



నాగర్‌కర్నూల్ రూరల్: రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టాలని గొర్రె కాపరుల సంఘం రాష్ట్ర నాయకుడు కిల్లే గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పట్టణంలో గొర్రెకాపరుల సమావేశం మందిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెల కాపరులకు విస్మరించిందన్నారు. కాపరులకు రూ.2లక్షలు నగదు బదిలీ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శ్యాంసుందర్, జగన్, చింత అంజనేయులు, పర్వతాలు పాల్గొన్నారు.

ఏఐఐఈఏ ఆవిర్భావ దినోత్సవం



కల్వకుర్తి రూరల్: పట్టణంలోని ఎల్‌ఐసీ కార్యాలయం వద్ద మంగళవారం ఏఐఐఈఏ సంఘం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఎగురవేశారు. సంస్థ లోగోను బ్రాంచ్ మేనేజర్ భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు హుస్సేన్ పాషా, చంద్రశేఖర్, రాజాబాబు, వినయ్, మాధవి, బాల్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, శీనయ్య, లక్ష్మణాచారి పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

కల్వకుర్తి రూరల్: పట్టణానికి చెందిన నందినికి లాంగ్ టర్మ్ నీట్ కోచింగ్ కోసం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మంగళవారం రూ.20 వేలు సమకూర్చగా అతని కుమారుడు ఉప్పల అఖిల్ విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో చంద్రమౌళి, కొమ్ము శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

రూ.50 వేల విరాళం



పెద్దకొత్తపల్లి: మరికల్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు, షూల కోసం రూ.50 వేలు మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ విరాళంగా ఉపాధ్యాయులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగేలా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో మరికల్ మాజీ ఎంపీటీసీ రవికుమార్, లచ్చాగౌడ్, రాములు, ఇమామ్‌గౌడ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం

అచ్చంపేట: గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య అన్నారు. మంగళవారం అచ్చంపేట అంబేద్కర్ ప్రజాభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ నాయకులు రైతుభరోసా, ఇతర పథకాలపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రైతుల అభ్యున్నతి, పేదల సంక్షేమం కోసం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ నెల 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరవుతారని.. అచ్చంపేట నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, కౌన్సిలర్ సోమ్లా, రాఘవులు, ఖాదర్, బాబా, బాల్‌రాజ్ ఉన్నారు.


మాట్లాడుతున్న కొండేటి మల్లయ్య

లొద్ది మల్లయ్య దర్శనానికి అనుమతివ్వాలి

అచ్చంపేట రూరల్/మన్ననూర్: తొలి ఏకాదశి సందర్భంగా నల్లమల అటవీప్రాంతంలోని లొద్ది మల్లయ్య దర్శనానికి అనుమతివ్వాలని భజరంగ్‌దళ్ అచ్చంపేట ప్రముఖ్ శివచంద్ర కోరారు. మంగళవారం పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌ఓ రోహిత్‌గోపిడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివచంద్ర మాట్లాడుతూ...ప్రతి యేటా తొలి ఏకాదశి పర్వదినాన లొద్ది మల్లయ్య దేవస్థాన దర్శనం చేసుకోవడం ఈ ప్రాంత ప్రజల ఆనవాయితీనన్నారు. ఈ ఏడాది 6న తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా లొద్ది మల్లయ్య దేవస్థానానికి దర్శనం నిమిత్తం అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందులాల్ చౌహాన్, శివాజీ, నరేష్, తిరుపతి, అజయ్ కుమార్, వెంకటేష్, బానాల మాజీ సర్పంచ్ కన్నెమోని వెంకటమ్మ పాల్గొన్నారు.


డీఎఫ్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న భజరంగ్‌దళ్ నాయకులు

రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వాలని ధర్నా


ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు, రైతులు

పెద్దకొత్తపల్లి: డీడీలు చెల్లించిన రైతులందరికి ట్రాన్స్‌ఫార్మర్లు అందజేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం సబ్‌స్టేషన్ ఎదుట బీజేపీ నాయకులు, రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు పరశురాముడు మాట్లాడుతూ విద్యుత్ అధికారులు డీడీలు చెల్లించిన రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వకుండా కాంట్రాక్టర్లకు అప్పగించడం సరికాదన్నారు. కాంట్రాక్టర్లు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రైతులకు నేరుగా ట్రాన్స్‌ఫార్మర్లు అందజేయాలని డిమాండ్ చేశారు. దిమ్మెలలకు సంబంధించిన మెటీరియల్స్‌ను రైతుల నుంచి కొనుగోలు చేయించి కాంట్రాక్టర్లు పనులు చేయిస్తున్నారన్నారు. ఏఈ ప్రదీప్‌గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్లు వారం రోజుల్లో రైతులకు నేరుగా అందజేస్తామని హామీ ఇవ్వడంతో బీజేపీ నాయకులు ధర్నా విరమించారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు మేకల శివ, ప్రధాన కార్యదర్శి నాగరాజు, భీమేశ్వర్‌రెడ్డి, తిరుమల్‌యాదవ్, ప్రవీణ్‌యాదవ్, కృష్ణారావు, లింగస్వామి, మార్కేండయ, బాలకృష్ణ, చంద్రశేఖర్, మల్లేష్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

అధికారులకు సమ్మె నోటీస్ అందజేత


ఉప్పునుంతలలో సమ్మెనోటీస్ అందజేస్తున్న ఆశావర్కర్లు, సీఐటీయూ నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: ఈ నెల 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెకు సంబంధించి నాగర్‌కర్నూల్ జిల్లాలోని పలు మండలాల్లో ఆశావర్కర్లు వైద్యాధికారులకు సమ్మె నోటీసు అదించారు. అచ్చంపేట మండలంలోని సిద్దాపూర్ పీహెచ్‌సీలో వైద్యుడు ప్రశాంత్‌కు ,లింగాల, అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ప్రశాంత్, జయచంద్రలకు, బల్మూరు వైద్యాధికారి కల్పనకు, చారకొండలో వైద్యాధికారి మంజు భార్గవికి , ఉప్పునుంతల వైద్యాధికారిణి స్వప్నకు సమ్మె నోటీస్ అందజేశారు. సీఐటీయూ నాయకులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


చారకొండలో..

సత్తా చాటిన విద్యార్థినులు

కందనూలు: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ పరీక్ష ఫలితాల్లో తాడూరు మండలం అంతారం గ్రామానికి చెందిన కె. విజయ, బి. లలితలు పీజీ తెలుగు విభాగంలో సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సంపాదించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మదన్‌మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించడం జరిగింది.

మండల కమిటీ ఎన్నిక

కొల్లాపూర్ రూరల్: పీఆర్టీయూ మండల కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎనుకున్నారు. కమిటీ మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా చంద్రారెడ్డిలు ఎన్నికయ్యారు. సత్యనారాయణరెడ్డి, కృష్ణ, అర్జున్ గౌడ్, సీపీరావు, బషీర్, పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

కల్వకుర్తి రూరల్: మండలంలోని తురకలపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు ఆందోళన చేశారు. తమ గ్రామంలో ఉన్నత పాఠశాల లేకపోవడంతో తాడూరు మండలం మేడి పూర్ గ్రామానికి వెళ్లి చదువుకునేందుకు వెళ్తున్నామన్నారు. గ్రామాల నుంచి రెండు కిలోమీటర్లు నడిచి ప్రధాన రహదారి వద్దకు వచ్చి బస్సు ఎక్కాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇబ్బందులను గుర్తించి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

పాఠశాల పునఃప్రారంభం



కోడేరు: మండలంలోని వార్ల గుడిసెలో ఎనిమిదేళ్ల నుంచి మూత పడిన ప్రాథమిక పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి భాస్కర్‌శర్మ పునః ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. వెంకటయ్య, సుధాకర్, నరేష్, నాగేంద్రం, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

వెల్దండ: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని కాంగ్రెస్ నాయకుడు రవీందర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం కొట్ర ఉన్నత పాఠశాలకు వ్యక్తిగతంగా 20 కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

హైకోర్టు ఆదేశాలను అమలు చేయండి

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని మద్యం డిపోలో 15 మంది నిరుద్యోగ యువకులను హమాలీలుగా తీసుకోవాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ పలువురు యువకులు మంగళవారం డీఎంకు వినతి ప్రతం ఇచ్చారు. అంతకు ముందు గేటు వద్ద ఫ్ల కార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేశారు. అభిషేక్, గురుప్రసాద్, శివకుమార్, స్టీఫెన్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

బెంచీల వితరణ



తెలకపల్లి: మండలంలోని గౌతంపల్లి పాఠశాలకు గ్రామానికి చెందిన ఐపీఎస్ అధికారి బాలస్వామి, పరశురాములు కలిసి రూ.లక్ష విలువ చేసే సామగ్రిని వితరణ చేశారు. మొత్తం 25 డ్యూయల్స్ డెస్క్ బెంచీలను ఉచితంగా అందజేశారు. పాఠశాల పునరుద్ధరణకు గతంతో రూ.8 లక్షలు సాయం చేశారని హెచ్‌ఎం తెలిపారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాలల బంద్ విజయవంతం చేయాలి



కల్వకుర్తి రూరల్: ఈ నెల 2, 3, 4 వ తేదీల్లో కళాశాలల బంద్ చేయిస్తున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్‌లు రాకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని వాపోయారు. దీంతో ఉన్నత చదువులకు వెళ్లలేక సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో వైఆర్‌ఎం కళాశాల ప్రిన్సిపల్ సదానంద గౌడ్, వంశీ, అంజి, సాయి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

వెల్దండ: కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రైతులు అందించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనునాయక్ పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ కల్వకుర్తి డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లోని 73 రెవెన్యూ గ్రామాల నుంచి 3126 భూ సమస్యలపై పిర్యాదులు వచ్చాయన్నారు. ఇందులో 757 మిస్సింగ్ సర్వేనంబర్లు, 141 పెండింగ్ మ్యూటేషన్, 144 డిజిటల్ సంతకాల పెండింగ్, 152 భూ విస్తీర్ణ తక్కువగా ఉండటం, 121 భూమి స్వభావం, 127 పాస్ పుస్తకాల సవరణ, 162 పీఓబీ, 14 ఓఆర్‌సీలు, 38 ధ్రువపత్రాల సవరణ, 336 సక్సేషన్, 18 భూ యాక్వేషన్, 1251 ఇతర పత్రాల సవరణపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్తీక్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్‌ఐలు శంకర్‌నాయక్, శైలజ తదితరులు ఉన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనునాయక్

విద్యాశాఖ మంత్రిని నియమించాలి



కందనూలు: విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బంగారుబాబు డిమాండ్ చేశాడు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ చిన్నాభిన్నమైందని వాపోయారు. కార్యక్రమంలో నగర్‌సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్‌కుమార్, కళాశాల అధ్యక్షుడు శివ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై హర్షం

కందనూలు: భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా అధిష్టానం రాంచందర్‌రావును నియమించడంతో పట్టణ అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాంచందర్‌రావు ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు. బీజేపీ ఓబీసీ రాష్ట్ర మోర్చా కార్యవర్గ సభ్యులు మల్లేకాడి లక్ష్మణ్, నగర ప్రధాన కార్యదర్శి కొండకింది జగదీశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



తాడూరు: ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య అన్నారు. మండలంలోని గుంతకోడురులో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రాజీవ్ యువ వికాసం పథకాలలో పేదలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రైతులకు సబ్సిడీపై పరికరాలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సీపీఐ నాయకులు కుతుబుద్దీన్, రవి, తిరుపతి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు వితరణ



లింగాల: మండలంలోని కొత్తచెర్వుతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచు మొగిలి మల్లేష్, బుగ్గస్వామి బ్యాగులను వితరణ చేశారు. బ్యాగులను మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం కేసీ తండా పాఠశాలతో పాటు రాయవరం పాఠశాలను ఎంఈఓ తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు రాఘవేందర్, అపర్ణ పాల్గొన్నారు.

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడిగా సత్యనారాయణరెడ్డి

కందనూలు: పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడిగా దొడ్ల సత్యనారాయణరెడ్డి ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన రాంచందర్‌రావు పదవీ విరమణ పొందారు. ఆయన స్థానంలో నూతన అధ్యక్షుడి ఎన్నికను మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించగా.. జిల్లా కేంద్రానికి చెందిన సత్యనారాయణరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్‌రెడ్డి, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుడు పింగిలి శ్రీపాల్, బిచ్చనాయక్, తుమ్మల సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ

మన్ననూర్: స్థానిక అంబేడ్కర్ కాలనీలో మంజూరైన 10 మంది లబ్ధిదారులకు సంబంధించిన ఇళ్ల నిర్మాణ పనులకు మంగళవారం పంచాయతీ కార్యదర్శి భీముడు భూమి పూజ చేసి ప్రారంభించారు. నిబంధనల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలని కోరారు. నాయకులు బుచ్చయ్య, శ్రీనివాసులు, రవి, సురేష్, సైదులు, వెంకటేష్, సెవ్వబాలు, కర్ణయ్య, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మహిళ అదృశ్యం: కేసు నమోదు

బల్మూర్: మండలంలోని తోడెళ్లగడ్డ గ్రామానికి సుగుణమ్మ అదృశ్యంపై మంగళవారం కేసు నమోదైంది. ఎస్‌ఐ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం తోడెళ్లగడ్డ గ్రామానికి చెందిన సుగుణమ్మ ఆదివారం రాత్రి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు ఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో భర్త బుచ్చయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వ్యక్తిపై దాడి

తిమ్మాజిపేట: మండలంలోని గొరిటలో ఆంజనేయులుపై గత నెల 30న జుట్టు స్వామి దాడి చేశాడు. బాధితుడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఉమెన్ ఏఎస్‌ఐ ప్రిసిల్లా తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

పెద్దకొత్తపల్లి: మండలంలోని మరికల్ గ్రామానికి చెందిన రైతు బీరం కొండారెడ్డికి చెందిన గేదె మంగళవారం విద్యుదాఘాతంతో మృత్యువాత పడింది. దీని విలువ రూ.లక్ష వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.

ఐదుగురికి జైలుశిక్ష

నాగర్‌కర్నూల్ క్రైం: డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన ఐదుగురికి మంగళవారం జైలుశిక్ష విధించారు. ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో చంద్రకల్ గ్రామానికి చెందిన రాములు, నాగర్‌కర్నూల్‌కు చెందిన ముమ్మడి శ్రీనివాస చారి, గట్టురావిపాలకు చెందిన గిరిబాబు, గగ్గలపల్లికి చెందిన వెంకటయ్య, పెద్దకార్పాములకు చెందిన కూర మధులు పట్టుబడ్డారు. వారిని జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శృతి దూత ఎదుట హాజరుపర్చారు. న్యాయమూర్తి ముమ్మడి శ్రీనివాస చారి, వెంకటయ్యకు ఒకరోజు, రాములు, గిరిబాబులకు రెండు రోజులు, కూర మధుకు 7 రోజులు జైలు శిక్ష విధిస్తు తీర్పు వెలువరించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కొనసాగుతున్న రిలేనిరాహార దీక్షలు

కొల్లాపూర్ రూరల్: పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్ష మంగళవారం నాటికి ఏడోరోజుకు చేరుకుంది. దీక్షలకు శ్రీశైలం నిర్వాసిత సంఘం గౌరవ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, అధ్యక్షులు డాగోజీరావుతో పాటు సంఘం సభ్యులు సంపూర్ణ మద్దతు తెలిపారు. దీక్షలో భాగంగా శిబిరంలో అఖిల పక్ష నాయకులతో భవిష్యత్తు కార్యచరణపై రౌండు టేబుల్ సమావేశం నిర్వహించారు. బీఆర్‌ఎస్, టీడీపీ, బీఎస్పీ, సీపీఎం, సీపీఐ, మాల మహానాడు, దండోరా, గిరిజన సంఘం, డీవైఎఫ్‌ఐ, కేవీపీఎస్, ప్రజా వికాస్ స్వచ్ఛంద సేవ నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో తాటికొండ కృష్ణ, రామచంద్రం, జలకం మద్దిలేటి, కురుమయ్య, సీపీ నాయడు, గోవిందు, మల్లిఖర్జున, స్వాములు, సురేందర్, తరుణ్, రామకృష్ణలు కూర్చున్నారు. పాల్గొన్నారు.

‘చేపలవేటకు వెళ్లొద్దు’



పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం, జటప్రోల్ గ్రామాల మత్స్యకారులు చేపలవేటకు వెళ్లొద్దని ఎస్‌ఐ రామన్‌గౌడ్ కోరారు. మంగళవారం మంచాలకట్టలో కృష్ణానది దగ్గర ఫ్లెక్సీ కట్టి మత్స్యకారులకు అవగాహన కల్పించారు. ఎగువ జూరాల ప్రాజెక్ట్ నుంచి బారి ఎత్తున శ్రీశైలం ప్రాజెక్టుకు నీరు వదలడంతో వరద ప్రవాహం పెరిగిందని వివరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

తాడూరు: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని రైతు వేదికలలో ఏఈఓల దగ్గర ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పని సరి చేయించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు పూర్ణచందర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని అల్లాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఫార్మర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఏఓ సందీప్‌కుమార్‌రెడ్డి, ఏఈఓలు చంద్రప్రకాష్ మేఘనాథ్ పాల్గొన్నారు.